మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :94 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 31-08-2024 పేజీలు :4 వెల : 2రూ

# హైడ్రాకు ఫుల్ పవర్స్

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఫుల్ పవర్స్‌తో హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు చేసింది. ఇవాళ్టి నుంచి అదనంగా హైడ్రాకు సిబ్బంది తోడైంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించడం జరిగింది. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ చేయనున్నారు. కాగా.. ముందుగా చెరువుల్లో నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. వారందరినీ హిట్ లిస్ట్‌లో చేర్చింది. ఇప్పుడు వారందరికీ చుక్కలు చూపించనున్నట్టుగా తెలుస్తోంది. చెరువుల్లో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసిన వారి గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా మాత్రం చకచకా తన పని తాను చేసుకుంటూ పోతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో భవనాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై హైడ్రా సీరియస్‌గా ఉంది. ఇప్పటికే 50 మంది అధికారుల చిట్టాను హైడ్రా అధికారులు సిద్ధం చేశారు. 4 చెరువుల్లో నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన ఉన్నతాధికారులపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం చేశారు. మున్సిపల్ శాఖ, హెచ్ఎండీఏ, సర్వే డిపార్ట్మెంట్లలో పనిచేసిన ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సిఫారసు చేశారు. అనుమతుల విషయంలో గతంలో కూకట్ పల్లి, శేరిలింగంపల్లిలో పని చేసిన జోనల్ కమిషనర్ల నుంచి హైడ్రా వివరణ తీసుకుంది. హైడ్రాలిస్టులో పలువురు మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ డీసీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తానికి హైడ్రా బలోపేతం కావడంతో అటు చెరువుల్లో నిర్మాణాలు చేసిన వారికి.. అనుమతులు ఇచ్చిన వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందుతున్నట్టు సమాచారం. మరికొందరైతే ముందుగానే కోర్టులను ఆశ్రయిస్తున్నారు. తమ నిర్మాణాలను కూల్చకుండా స్టే ఆర్డర్లు తెచ్చుకునే యత్నంలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చూస్తే అన్నాతమ్ముళ్లనేది కూడా చూడబోనంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎవరైనా సరే.. అక్రమ నిర్మాణం చేసినట్టు తన దృష్టికి వస్తే పక్కాగా కూల్చేస్తానని చెబుతున్నారు.

# యాదగిరిగుట్ట అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. భక్తులకు సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా వదిలేయడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి స్టేటస్ రిపోర్టు తనకు అందించాలన్నారు.

# నా వ్యాఖ్యలు వక్రీకరించారు...



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సుప్రీం వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని ఆయన పేర్కొన్నారు. తనకు న్యాయ వ్యవస్థపై అపారమైన నమ్మకం ఉందని.. సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. తన వాఖ్యలను తప్పుగా చిత్రీకరించి ప్రచారం చేయడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం!



**నమస్తే హైదరాబాద్ :** సీతారామ ఎత్తిపోతల పంప్‌లు స్విచ్ఆన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. దేవాదుల లిఫ్ట్ పంపులను కూడా త్వరలోనే ఆన్ చేయబోతోంది. 20 ఏళ్లుగా ఆగుతూ, నడుస్తూ వస్తున్న ప్రాజెక్ట్‌ను.. ఇకపై పరుగులు పెట్టించి ఏడు జిల్లాలకు నీళ్లందించాలనే లక్ష్యం పెట్టుకుంది. స్వయంగా దేవాదుల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన మంత్రులు.. డెడ్‌లైన్ కూడా ఫిక్స్ చేశారు.

2లో

# మరి అసలు గుట్టు వీడేనా..!?



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగష్టు 30: టిమ్స్(తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పేరుతో గత ప్రభుత్వం చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఈ ఆస్పత్రుల నిర్మాణానికి శంకుస్థాపనలు కూడా చేశారు.

2లో

# కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేటీఆర్ లేఖ..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో 'హైడ్రా కూల్చివేతలు' ప్రకంపనలు రేపుతున్న విషయం తెలిసిందే. విపక్ష పార్టీలకు చెందిన నేతలను దెబ్బతీసేందుకేనని బీఆర్ఎస్ సహా ఇతర పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లేఖ రాశారు. దయచేసి తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్యంగా మారకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని లేఖలో కేటీఆర్ కోరారు.

# పేదల ఇళ్లను కూల్చితే ఊరుకోబోం..



**నమస్తే హైదరాబాద్ :** ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 29 పేదల ఇళ్లను కూల్చి వేస్తే ఊరుకోబోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. గురువారం ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట బోయిన చెరువును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈటల మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి 70 ఏళ్లు దాటినా.. ఇవాళే రాష్ట్రం ఏర్పడినట్లుగా.. మొదటి సీఎం తానే అయినట్లుగా రేవంత్‌రెడ్డి పోజు కొడుతున్నాడని విమర్శించారు. ఎన్ కన్వెన్షన్‌ను, ఒకటో రెండో

2లో

# రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం!

2026 మార్చి నెలాఖరు లోపు దేవాదుల పెండింగ్ పనులు వంద శాతం పూర్తిచేసి సోనియాగాంధీ చేత ఈ ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం మూడో దశ పెండింగ్ పనుల పరిశీలన కోసం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కతో కలిసి దేవాదుల ప్రాజెక్టు ఇంటెక్వెల్ పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ముగ్గురు మంత్రులు గత ప్రభుత్వం నీటి పారుదల శాఖను అడ్డం పెట్టుకొని డెకాయిట్స్ లా వ్యవహరించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ వివాదాలు చుట్టుముట్టి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై దృష్టి పెట్టింది. మూడో దశ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగానే నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు సీతక్క, పొంగులేటి నీటిపారు దలశాఖ నిపుణులు, అధికారుల బృందం దేవాదుల ఇంటెక్వెల్ను పరిశీలించి అక్కడే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లు ఆదేశించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, 2025 చివరి నాటికీ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. 2026 మార్చి నెలాఖరులోపు సోనియాగాంధీ చేత ఈ ప్రాజెక్టును ప్రారంభించి ఉత్తర తెలంగాణ జిల్లాలకు అంకితం చేస్తామని ప్రకటించారు. గత పాలకులు ఇరిగేషన్ శాఖను అడ్డుపెట్టుకొని డెకాయిట్స్‌లా వ్యవహరించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ప్రతి ప్రాజెక్టులో వేలకోట్ల అవినీతి జరిగిందని మంత్రి ఆరోపించారు. ప్రతి ప్రాజెక్టులో వేల కోట్ల స్కాం జరిగిందని, ప్రాజెక్ట్‌ల పేరుతో లక్ష 81 వేల కోట్ల నిధులు కేసీఆర్ హయంలో ఖర్చు పెట్టారని అన్నారు. కమిషన్ల కక్కుర్తితో ప్రాజెక్టులు కట్టారని, కాళేశ్వరం, పాలమూరు, దేవాదుల, సీతారామ అన్నిట్లో దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ గ్రామీణ ముఖ చిత్రం మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రులు. నిర్దేశిత గడువు లోపు దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి, 5.57 లక్షల ఎకరాలకు నీళ్ళు అందిస్తామన్నారు. సమ్మక్క బ్యారేజ్ కట్టడం వల్ల దేవాదుల ద్వారా 300 రోజులు, 60 టీఎంసీల నీళ్ళు లిఫ్ట్ చేస్తామని.. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేసీఆర్ కు అవగాహన లేకుండా తీరని అన్యాయం చేశారని, ఫార్మ్ హౌజ్ లో కూర్చొని నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు మంత్రులు.

# మరి అసలు గుట్టు వీడేనా..!?

ఈ ఆస్పత్రుల నిర్మాణానికి చైనా నుంచి నిపుణులను రప్పించాలని ఆదేశాలు సైతం ఇచ్చేశారు. నిపుణులు వచ్చారా? లేదా? అన్నది పక్కన పెడితే.. ప్రస్తుతం వాటి నిర్మాణం అయితే కొనసాగుతోంది. ఇంత వరకు బాగానే ఉంది కానీ.. వాటి వెనకున్న లోగుట్టే.. ఏదో జరిగిందని.. జరుగుతోందనే అనుమానాలకు తావిస్తోంది. ఈ సీక్రెట్ వ్యవహారాన్ని గమనించిన ప్రస్తుత రేవంత్ సర్కారు అలర్ట్ అయ్యింది. విజిలెన్స్ అధికారులతో విచారణకు ఆదేశించింది. అవును.. గత సర్కార్ నిర్మించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ, టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ప్రభుత్వం భావిస్తోంది. నిర్మాణ అంచనా వ్యయాలు పెంచడం, ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని తాకట్టు పెట్టడంపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అందుకే విజిలెన్స్ అధికారులతో దర్యాప్తు చేపట్టాలని, వీలైనంత త్వరగా నివేదిక అందజేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం.వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నలుమూలలా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని భావించింది. ఈ మేరకు పనులను కూడా ప్రారంభించింది. ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్‌లో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించేందుకు నాటి ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చింది. అయితే, అల్వాల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి విషయంలో.. ప్రతిపాదిత అంచనా వ్యయం రూ.897 కోట్లు కాగా.. దానిని రూ.300 కోట్ల మేర పెంచి, రూ.1,197 కోట్లకు చేర్చారు. మరోవైపు.. వరంగల్‌లో ఆస్పత్రి నిర్మిస్తున్న స్థలాన్ని తాకట్టు పెట్టి మరీ రుణాలు తీసుకున్నారు. అయితే, స్థలాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పేదల ఇళ్లను కూల్చితే ఊరుకోబోం..

పెద్దవాళ్ల నిర్మాణాలను కూల్చి.. వందలాది మంది పేదలకు నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు. హస్మత్‌పేట్ చెరువు పక్కన ఇళ్లు కట్టుకున్న 125 మందికి, అల్వాల్ చెరువు సమీపంలో ఉన్న 120 మందికి నోటీసులు ఇవ్వడంతో వారంతా కన్నీరుమున్నీరవుతున్నారని చెప్పారు. వారంతా 40 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి గొప్ప ప్రగతి కాముకుడని.. ఆయన మాత్రమే రాష్ట్రాన్ని కాపాడగలరని ప్రొఫెసర్ నాగేశ్వర్ లాంటివారు పొగుడుతున్నారని.. వారికి చెరువు పక్కన ఉన్న పేదోళ్ల కన్నీళ్లు తెలుసా..? అని ఈటల ప్రశ్నించారు.

## నూతన మేయర్ అమర్ సింగ్ కి శుభాకాంక్షలు తెలిపిన తవిటి ప్రశాంత్ కుమార్ ముదిరాజ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ గారికి ఒకటవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తవిటి ప్రశాంత్ కుమార్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ మూల మంత్ర హోమం



కాజీపేట, ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) శ్రావణమాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మెట్టుగుట్టపై శ్రీరామ జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం యాగశాలలో శ్రీరామ మూలమంత్ర హోమం ఘనంగా నిర్వహించారు. శివాలయంలో మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సోమవారం 1వ తేదీన మాస శివరాత్రి పురస్కరించుకొని మెట్టుగుట్టపై శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం యాగశాలలో గణపతి, నవగ్రహ పరివార దేవతల మూల మంత్రం రుద్ర హోమం, పూర్ణాహుతి నిర్వహించబడునని ఆలయ ప్రతినిధులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి, చైర్మన్ పైడిపాల రఘుచంద్ర, అర్చకులు విష్ణువర్ధన్చార్యులు, అభిలాష్ శర్మ, సత్యనారాయణ, ధర్మకర్తలు రాజు, ఉమా, శ్రీనివాస్, దయాకర్, కేదారి, జ్ఞానేశ్వరి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్వేతార్కలో గణపతి నవరాత్రి ఉత్సవాలు






కాజీపేట, ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) కాజీపేట తెలంగాణ గణపతిగా విరాజిల్లుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆగస్టు 31వ తేదీ నుండి సెప్టెంబర్ 17వ తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు 16 రోజులపాటుగా సోడాషాంఘిక దీక్షతో నిర్వహిస్తున్నట్టుగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలిపారు. రానున్న గణపతి నవరాత్రులలో విశేషంగా ప్రత్యేక పూజలు ఏడవ తేదీన వినాయక చవితి పూజలు పదవ తేదీన స్వామివారికి లక్ష గరిక పూజ, 11వ తేదీన నాలుగు ఫీట్ల పై పసుపు గౌరమ్మతో జేష్ఠ దేవి పూజలు, 13వ తేదీన సామూహిక కుంకుమ పూజలు, 16వ తేదీన విశేష శ్వేతార్క మహా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని, ప్రతిరోజు ఆ యొక్క తిథి వార నక్షత్రం నీ అనుసరించి ప్రతిరోజు ఉదయం 6 గంటలకు విశేష అభిషేకం 8 గంటలకు పట్టు వస్త్రాలతో ఆది గణపతి అలంకరణలు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు హోమ కార్యక్రమలు, పగలు 11 గంటలకు విశేష ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు సహస్ర లడ్డూల సహస్రనామార్చన పూజ, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులచే ఉపన్యాస కార్యక్రమాలు సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ, ప్రతిరోజు మధ్యాహ్నము రాత్రి వేళల్లో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని కాపాడే బోనాల పండుగ ఒగ్గు పూజలు, శాకాంబరి అలంకరణ, ఏకాహం, తాంత్రిక పూజలు, సూర్య షష్టి పూజ, ఋషి పంచమి పూజలు, వామన జయంతి పూజలు, మధునానంద ధార్మిక సేవ పరిషత్ హైదరాబాద్ వారిచే మహన్యాస పూర్వక శత్రుద్రాభిషేకం, లక్ష గణపతి మూలమంత్ర గణేష యాగం ఇలా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తులు ఈ 16 రోజుల పాటు నిర్వహిస్తున్నటువంటి పూజల్లో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, దేవాలయ ఇన్చార్జిలు తుమ్మ శ్రీనివాస్, కమటాల భాస్కరరావు, దేవులపల్లి సదానందం, రాజమోహన్, రాజిరెడ్డి, అరుణ్ రెడ్డి, అమర్నాథ్, తిగుల్ల శ్రీనివాస్ శర్మ , దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పిఆర్వో మణిదీప్, ఎలక్ట్రికల్ మేనేజర్ వలపదాసు శ్రీనివాస్, గంట శ్రీనివాసరావు, పద్మ, కవిత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ గా ప్రమాణస్వీకారం చేసిన అమర్ సింగ్

## శుభాకాంక్షలు తెలిపిన మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) సభ్యులు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎన్ కన్వెన్షన్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోడిశాల సోమయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి నాగభూషణ చారి, కోశాధికారి జిఎం కిషోర్, ఉపాధ్యక్షులు బండ నరసింహ, సంయుక్త



కార్యదర్శులు, రాజపేట నవీన్ చారి, కూరెళ్ళ అరుణ్ కుమార్,బండారి శ్రీధర్, సభ్యులు, రఘు, ప్రకాష్, బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు

# ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా పోడిశెట్టి నరేష్



ధర్మసాగర్, ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ప్రతాప రుద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్ల అందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు అధ్యక్షుడిగా పొడిచెట్టి నరేష్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రహీం పాషా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డ్రైవర్ల అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం డ్రైవర్లకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# సెప్టెంబర్ 1న ఘనంగా వడ్డేపల్లిలో పోచమ్మ బోనాలు

## మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) సెప్టెంబర్ 1న వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల పండగను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం వడ్డేపల్లి గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులతో వడ్డేపల్లి పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఆదివారం రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. బోనాల పండుగ సందర్భంగా పలారాల బండి ఊరేగింపు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుల మధ్య పోచమ్మ వారికి బోనాలను సమర్పిస్తామని అన్నారు. కులాలకతీతంగా మతాలకతీతంగా పార్టీలకతీతంగా బోనాల పండుగలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను, భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ శ్రవణ్ కుమార్, రాజన్న, రాంబాబు, సమ్మయ్య, నవీన్, సతీష్, కుమారస్వామి, బిక్షపతి, వెంకన్న, కోటి, రమేష్, సంపత్ రెడ్డి , రవీందర్, రామ్ చందర్, గణేష్, సురేష్, రవి, నాగరాజు, సంతోష్, సంపత్, ఐలయ్య, మహేందర్, శ్రీను, మల్లన్న, రాము, కుమారస్వామి, అనిల్, విపుల్, శ్రీధర్, వేణు, కిషోర్, అశోక్, క్రాంతి, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడలు ప్రారంభించిన డిఇ కె. అశోక్



నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 30) మండల పరిధిలోని ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడలను జిల్లా విద్యాశాఖ అధికారి మరియు నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ కే. అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని,క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని,ఒత్తిడిని తగ్గిస్తుందని, ఆత్మవిశ్వాస%శీ% పెరుగుతుందని, విద్యార్థులు పట్టుదల ఆత్మవిశ్వాసంతో ఆటలు ఆడి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో ధారా శ్రీనివాస్,ఎంఈఓ బాలునాయక్,ఎంపీఓ మారయ్య, ఐఎస్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు యాకయ్య, కృష్ణమూర్తి,కళమ్మ మహేశ్వరి,రమేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా దవాఖానలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : రోగులను నిలబెట్టి వైద్యులు వైద్య చికిత్సనందించడంపై తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైరల్ ఫీవర్స్, డెంగ్యూ కేసులు పెరుగుతున్న క్రమంలో ఆయన శుక్రవారం కొండాపూర్లోని రంగారెడ్డి జిల్లా దవాఖానను ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలోని జనరల్ వార్డు, ప్రసూతి వార్డు, గైనకాలజీస్ట్ ఓపీ వార్డు, చిన్న పిల్లల వార్డులను పరిశీలించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను రోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంక్, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న టీ-హబ్ వివరాలను దవాఖాన సూపరిండెంట్ అనురాగిణిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో గురువారం రాత్రి దవాఖానలో చేరిన రోగికి శుక్రవారం వరకు పరీక్షలు చేయకపోవడంపై అక్కడే విధులు నిర్వహిస్తున్న వైద్యులను మందలించారు. డెంగ్యూ వైద్య పరీక్షల కోసం రోగులను బయటకు పంపియకూడదని, అన్ని రకాల పరీక్షలు దవాఖానలోనే చేసే అవకాశం ఉన్నప్పటికీ బయటకు పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా, వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటల పాటు సేవలందించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కొండాపూర్ జిల్లా దవాఖానలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, డాక్టర్లు సైతం 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. దవాఖానకు కొత్తగా ఏవైనా ఎక్విప్మెంట్ కావాల్సి వచ్చిన, అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజు యాదవ్, డీఎంహెచ్ వెంకటేశ్వరరావు, దవాఖాన ఆర్ఎంఓ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ లోని డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : చందానగర్ డివిజన్ లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీలో ఎస్టీపీ కి వెళ్లే దారిలో భూగర్భ డ్రైనేజీ లైన్ దెబ్బతినడంతో తలెత్తిన డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ యుద్ధప్రాతిపదికన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని,ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం భూమి పూజ

ఘట్కేసర్ ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం ఐటి క్యారీడర్ పోలీస్ స్టేషన్ ను వెంకటాపురం గ్రామంలో నిర్మించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు ఎకరాల భూమిని కేటాయించిన, రెవెన్యూ అధికారులు. కావున ఈ రోజు మల్కాజ్ గిరి ఏ సి పి చక్రపాణి పోలీస్ స్టేషన్ కోసం అలార్ట్ అయిన భూమిని వద్ద భూమీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చక్రపాణి, పూసల పోలీస్ స్టేషన్ సిబ్బంది, రెవెన్యూ రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ సి పి చక్రపాణి మాట్లాడుతూ... ఇటీవల కొత్త పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కొర్రేముల్ల రెవెన్యూ పరిధిలో 808, 840. సర్వేనెంబర్ లో గల రెండు ఎకరాల భూమి ప్రోసిడింగ్ ఇవ్వడం జరిగిందని, రెవెన్యూ సిబ్బంది ప్రోసీడింగ్ కాపీని ఇవ్వడం జరిగింది. పోచారం లోని ఇన్ఫోసిస్ వారి సహకారంతో ఇక్కడ త్వరలో కొత్త పోలీస్ స్టేషన్ నిర్మిస్తాము, ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఈ పోలీస్ స్టేషన్ ను హైవే కి దగ్గరలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, ఆర్ ఐ సాయిరాం, ఆర్ ఐ కావ్య రెడ్డి, సర్వేయర్ వినయ్, విటల్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, పోచారం ఐటి కారిడార్ సిఐ రాజు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన మేయర్ అమర్ సింగ్ కి శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మేయర్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వారిని మరియు డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ గారిని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్,సుమన్ నాయక్, పద్మా రెడ్డి వెంకటేష్ గౌడ్ మరియు జంగా రెడ్డి, కిషోర్ గౌడ్, కృపా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన మేయర్ అమర్ సింగ్ కి శుభాకాంక్షలు తెలిపిన సుభాష్ నాయక్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కి కార్పొరేటర్ సుభాష్ నాయక్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పీర్జాదిగూడ నూతన మేయర్ గా అమర్ సింగ్ ప్రమాణస్వీకారం





మేడ్చల్ జిల్లా,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు శుక్రవారం కౌన్సిల్ సమావేశంలో మేయర్ గా అమర్ సింగ్ ను ఎన్నుకోగా నూతన మేయర్ గా అమర్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ,డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ కార్పొరేటర్లు కార్యకర్తలు వారి వెంట భారీ ర్యాలీగా వెళ్లి ఎం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభ లో పాల్గొన్నారు ఈ సన్మాన సభలో పలువురు నూతన మేయర్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

# చెరువులను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు :

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి : నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాను. గందమల్ల ప్రాజెక్టునుమంజూరు చేసి పూర్తి చేయిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరిలో భువనగిరి పార్లమెంట్ స్థాయి నీటి పారుదల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి పార్లమెంట్ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తానని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి డీసీ ముకుంద్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి డిప్యూటీ కమీషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ముకుంద్ రెడ్డిని శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరగా త్వరలోనే అన్ని శాఖల అధికారులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామని డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంల రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, పల్లపు చంద్ర మౌళి, సుమన్, మన్నే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి జాటోత్ తండాలో. శుక్రవారం గిరిజనులు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు అవివాహిత యువతలకు మంచి వరుడు కోసం ప్రత్యేకత గల తీజ్ పండుగను. గత తొమ్మిది రోజులుగ గిరిజనుల సంప్రదాయ పద్ధతిలో ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో. మేరామా యాడి సేవాలాల్ మహారాజ్ లను పూజించారు. ఈ కార్యక్రమంలో. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పశ్య వేమన రెడ్డి పదవి విరమణ కార్యక్రమం లో వారినీ సన్మానించిన చైర్మన్ కొండల్ రెడ్డి



పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) :మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ తులీప్స్ గ్రాండ్ హోటల్ లో మున్సిపల్ కమిషనర్ పశ్య వేమన రెడ్డి పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొనీ వారినీ శాలువా కప్పి సత్కరించారు, కొండల్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీకి వేమన రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్లు గోంగాళ్ల మహేష్, నార్రి ధనలక్ష్మి కషయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి, బైరా హిమా ఐలయ్య, మెట్టు బల్ రెడ్డి, బలగొని వెంకటేష్ గౌడ్, నల్ల వెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జా%శీ%కి హరి ప్రసాద్ రావు,సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సర్వీస్ రవీందర్,అబ్బవతిని సరితా స్వామీ, మోటు పల్లి పోచమ్మ శ్రీనివాస్ సర్వీస్ సూద లక్ష్మి శ్రీనివాస్, బద్దం మమత జగన్మోహన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలి, దాసరి శంకర్ , వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు పటిష్ట చర్యలు... జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. జోన్ వ్యాప్తంగా దోమల నివారణ చర్యలపై జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ, ఆర్‌సీపూర్,పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లలో ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో కాలనీలలో ప్రతి నిత్యం సాయంత్ర సమయాలలో విస్తృతంగా ఫాగింగ్ ప్రక్రియను చేయిస్తున్నట్లు, రహదారులు ఆవాస నివాసాల నడుమ వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవటంతో పాటు ప్రజలలోనూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. టైర్లు, కొబ్బరి కుడకలు , డ్రమ్ములు, కొబ్బరి బోండాలు సహా ఇనుప డబ్బాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని తమ ఎంటమాలజీ సిబ్బందితో క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. చెరువులు కుంటలలో గుర్రపు డెక్క తొలగింపుతో పాటు పునరావృతం కాకుండా ప్రత్యేక స్ప్రే చేయిస్తున్నట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. దోమల వ్యాప్తి అరికట్టడటంలో భాగంగా లార్వా దశలోనే నియంత్రణ చర్యలు చేపడుతున్నామని , చెరువు పరిసరాలలోని సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో చెరువులలో ఆయిల్ బాల్స్?ను వేయిస్తున్నామన్నారు. ఏరియా సహా బస్తీ దవాఖానల నుంచి రోజువారీగా అందే నివేదికల ఆధారంగా డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో ప్రభావిత నివాసం నుంచి సుమారు 150 ఇండ్ల వరకు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలు సైతం పరిసరాల పరిశుభ్రతను ప్రాధాన్యతగా పరిగణించాలని, ఈ అంశంపై జోన్ పరిధిలోని ప్రభుత్వ , ప్రభుత్వేతర పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు, విద్యార్థుల ద్వారా తిరిగి వారి నివాసాల వద్ద ప్రజలను చైతన్య పరుస్తున్నామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

# 570 మొబైల్స్ రికవరీ.....యజమానులకు అందజేసిన సైబరాబాద్ పోలీసులు

నమస్తే హైదరాబాద్( శేర్లింగంపల్లి న్యూస్ ) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోరీకి గురైన సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు. అధునాతన టెక్నాలజీని వినియోగించి.. మొబైల్ పోయినా.. దొంగిలించబడినా.. వాటి జాడను ఇట్టే పసిగట్టి రికవరీ చేస్తున్నారు. గత ఎనిమిది నెలల్లో చోరీకి గురైన మొత్తం 2,696 మొబైల్ ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ శుక్రవారం యజమానులకు అందజేశారు. వీటిలో, గత మూడు నెలల్లో 1,200 ఫోన్‌లు రికవరీ చేశారు. 25 రోజుల్లో 570 రికవరీ చేశారు. గత మూడు నెలల్లో రికవరీ చేసిన 1200 మొబైల్ ఫోన్‌లలో మాదాపూర్ సీసీఎస్ నుంచి 101, రాజేంద్రనగర్ సీసీఎస్ నుంచి 87, శంషాబాద్ సీసీఎస్ నుంచి 100, మేడ్చల్ సీసీఎస్ నుంచి 95, బాలానగర్ సీసీఎస్ నుంచి 97, ఐటీ సెల్ ద్వారా 90 ఉన్నాయి. పోయిన ఫోన్లు చేతికందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎన్‌సీఆర్పీ పోర్టల్‌లో కాని, 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్‌బీ, క్రైమ్స్ ఏసీపీ కళింగరావు, సీసీఎస్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్, శంషాబాద్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఐటీ సీ నరసింహ, సీసీఎస్‌ల కృషిని అభినందించారు.



ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, సోషల్ మీడియా ఎస్‌ఐ శశిధర్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ జమేష్ బాబు, సీసీఎస్ మాదాపూర్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లుతో పాటు ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళు ్ల, మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, ఐటీ సెల్ టీమ్, సీసీఎస్ బృందం మొబైల్ రికవరీలో విశేషంగా కృషి చేసిన బృందాన్ని ఆయన అభినందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 30: క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని సీఐ శ్రీను నాయక్, ఎస్సై ఏడుకొండలు అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతి దేవి స్మారకర్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను గురువారం ఎమ్మెల్యే మందల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించగా,శుక్రవారం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి విద్యార్థులతో కబడ్డీ ఆడి రెండవ రోజు ఆటలు ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సీఐ, ఎస్సై చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని, క్రీడలు రేపటి తరానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే ముందు భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉ ంటుందని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...తన తాత అయినా దాయం రాజిరెడ్డి స్మారకార్థం తన తండ్రి దాయం విక్రం రెడ్డి కొన్ని సంవత్సరాలుగా జిల్లా స్థాయి క్రీడలను మన వెంపటి గ్రామంలో నిర్వహించగా, అట్టి క్రీడలలో నైపుణ్యం పొంది ఎంతోమంది మన గ్రామం నుండి ఉద్యోగాలు సాధించారని అదే స్ఫూర్తితో క్రీడాకారులకు కళాకారులకు తమ వంతు కుటుంబ సభ్యుల సహకారం ఎప్పుడూ గ్రామానికి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ క్రీడలను ఎస్ జి ఎఫ్ మండల చైర్మన్, ఎంఈఓ బోయిన లింగయ్య సూచనలతో ఫిజికల్ డైరెక్టర్ ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి కొండగడుపుల యాకయ్య వ్యవహారకులుగా ఉంటూ వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు సూచన లిస్తూ చక్కటి ఆటలు ఆడించారని అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిన లింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, భాష బోయిన వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డిని పాలకుర్తి నియోజక వర్గం,తొర్రూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల వెంకన్న,రెడ్డి రాజుల రమేశ్,తోటకూరి వెంకన్న, లొడాంగిఅశోక్,ధరావత్ వినోద్,తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు హామ్యా నాయక్,పాలకుర్తి నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు





# గణేష్ మండప నిర్వహకుల అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ సైదులు

ఘట్కేసర్ ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని నారాయణ గార్డెన్స్ లో సిఐ సైదులు గారి ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకుల అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గణేష్ మండప నిర్వహణను తన వంతు బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఒక్క మండపానికి తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టాలని అదేవిధంగా ఆఫ్లైన్లో పోలీస్ స్టేషన్ వారికి తెలపాలని, మండపాన్ని నిర్వర్తించు మరికొన్ని సూచనలు మండప నిర్వాహకులకు తెలిపారు. మండప నిర్వాహకులు సీఐ సైదులు సూచన మేరకు ప్రతి ఒక్క నియమాన్ని పాటిస్తామని తెలిపారు, త్వరలో గణేష్ మండప నిర్వహణ విధివిధాలను పోస్టర్ రూపంలో ఇస్తామని సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్, ఎస్సై ప్రభాకర్, ఎస్సై శ్రీధర్, ఎస్సై నరసింహ, పోలీస్ సిబ్బంది, గణేష్ మండప నిర్వహణ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..